విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల సోమవారం 9 డిసెంబర్ 2024 పేజీలు : 4 వెల : 5.00

## కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కుపై సీఎం స్పెషల్ ఫోకస్




కాకతీయ మెగా టెక్స్ టైల్? పార్క్ అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారని, ఈ పార్కు కోసం భూములిచ్చిన 863 మంది నిర్వాసితులకు ప్లాట్లు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశారని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్?బాబు అన్నారు. పార్కులో స్థానికులకు ఉద్యోగాలు ఇప్పించేందుకు ప్రాధాన్యం ఇస్తామని, స్కిల్? ట్రైనింగ్? సెంటర్లను ఏర్పాటు చేసి మహిళలకు శిక్షణ ఇప్పించి పార్కులో వారికి కూడా ఉపాధి కల్పిస్తామని తెలిపారు. శనివారం గీసుగొండ మండలం శాయంపేటలోని కాకతీయ టెక్స్ టైల్ పార్కులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డితో కలిసి మంత్రి పాల్గొన్నారు. పీహెచ్‌సీ భవనం, వెటర్నటీ హాస్పిటల్, మైక్రో మినీ స్మాల్ ఇండస్ట్రీస్ పార్క్, రోడ్లు, డ్రెయిన్లు, వాటర్? సప్లై పనులకు మంత్రి ఈ సందర్భంగా శంకుస్థాపన చేశారు. అలాగే, సంగెం మండలం లోహిత నుంచి గోపనపల్లి వరకు నిర్మించే బీటీ రోడ్డు పనులకూ ఆయన భూమిపూజ చేశారు. అనంతరం భూ నిర్వాసితులకు ప్లాట్ల పట్టాలు అందించి, డ్రా పద్ధతిలో కేటాయింపును ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సభలో శ్రీధర్?బాబు మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తమకు అప్పులను వారసత్వంగా ఇచ్చిందని, గాడితప్పిన ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుతూనే ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని చెప్పారు. టెక్స్ టైల్? పార్కు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసిన నేపథ్యంలో పనులను త్వరితగతిన చేపట్టాలని అధికారులను ఆయన ఆదేశించారు. పార్కులో పూర్తిస్థాయిలో పచ్చదనం ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. కొందరు భూనిర్వాసితులకు కోల్పోయిన భూమి ఆధారంగా 50 గజాల స్థలమే ఇచ్చారని, దానిని కనీసం 75 గజాలు లేదా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అనుగుణంగా కేటాయించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్? సిరిసిల్ల రాజయ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ రావుల రాజేశ్వరరావు, టీజీఐఐసీ చైర్?పర్సన్ నిర్మల, కుడా చైర్మన్ ఇనగాల వెంకట రామిరెడ్డి, కలెక్టర్? సత్యశారద పాల్గొన్నారు. సీఎం చొరవతోనే పీఎం మిత్ర రూ. 450 కోట్లు మంజూరు టెక్స్ టైల్? పార్కు అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం పీఎం మిత్ర పథకంలో రావాల్సిన రూ. 450 కోట్లను సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని మంజూరు చేయించారని వరంగల్ ఎంపీ కడియం కావ్య అన్నారు. వరంగల్ అభివృద్ధే లక్ష్యంగా మామునూర్ ఎయిర్‌పోర్టు, కోచ్ ఫ్యాక్టరీ, యూజీడీ ప్రాజెక్టులకు రూ. 5 వేల కోట్లు మంజూరు చేశారని ఆమె పేర్కొన్నారు.

## డార్ నుంచి విమానం అదృశ్యం..
# సిరియా అధ్యక్షుడు మృతి?




సిరియా అధ్యక్షుడు బషర్ అల్ అసద్ మరణించినట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఆయన ప్రయాణించిన విమానం రాడార్ నుంచి అదృశ్యమైంది. దీంతో దేశం నుంచి పారిపోతుండగా ఆ విమానాన్ని కూల్చివేయడం లేదా కూలిపోయినట్లుగా అనుమానిస్తున్నారు. సిరియా రాజధాని డమాస్కస్ను రెబల్ దళాలు స్వాధీనం చేసుకున్న తరుణంలో ఈ సంఘటన జరిగింది. ఆదివారం డమాస్కస్ ఎయిర్‌పోర్ట్ నుంచి సిరియన్ ఎయిర్ విమానం బయలుదేరింది. అధ్యక్షుడు బషర్ అల్ అసద్ ఈ విమానంలో పారిపోయినట్లు సమాచారం. కాగా, సిరియన్ ఎయిర్ విమానం ఇల్యుషిన్ -76టీ తొలుత సిరియా తీర ప్రాంతం వైపు వెళ్లినట్లు ఆన్లైన్ ఫ్లైట్ ట్రాకర్ ఫ్లైట్రాడార్24.కామ్ డేటా ద్వారా తెలిసింది. ఆ విమానం అకస్మాత్తుగా మార్గాన్ని మార్చుకున్నది. వ్యతిరేక దిశలో ప్రయాణించిన ఆ విమానం రెబల్స్కు పట్టున్న హోమ్స్ నగరం సమీపంలో రాడార్ నుంచి అదృశ్యమైంది. ఆ సమయంలో 3,650 మీటర్ల ఎత్తు నుంచి 1,070 మీటర్లకు ఆ విమానం పడిపోయినట్లు ఫ్లైట్ డేటా సూచించింది. ఈ నేపథ్యంలో ఆ విమానాన్ని రెబల్స్ కూల్చివేసి ఉంటారని, లేదా ఆ విమానం ఆ ప్రాంతంలో కూలిపోయి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. ఈ విమాన ప్రమాదంలో బషర్ అల్ అసద్ మరణించినట్లు పలు వార్తా సంస్థలు పేర్కొన్నాయి. అయితే సిరియా అధికారులు దీనిని ధృవీకరించలేదు.

### రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ హత్య కేసులో వెలుగులోకి సంచలనాలు

# నిందితుడు ఎవరో తెలుసా?



వరంగల్ నగరంలో సంచలనం సృష్టించిన రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ మర్డర్ మిస్టరీని పోలీసులు ఛేదించారు. ఒంటిపై ఉన్న బంగారం కోసమే ఈ దారుణానికి ఒడిగట్టినట్లు పోలీసులు నిర్ధారించారు. నిందితుడు మాజీ సర్పంచ్, ఓ యూట్యూబ్ ఛానల్ స్ట్రింగర్‌గా పనిచేసిన వ్యక్తిగా తేల్చారు. కేవలం తనకు ఐదు లక్షల రూపాయలు అప్పు ఇవ్వనందుకే హతమార్చి అతని ఒంటిపై ఉన్న బంగారమంతా దోచుకున్నాడని నిర్ధారించారు. ఆ కంత్రీగాడిని అరెస్టు చేసిన పోలీసులు అతడు దోచుకున్న బంగారమంతా రికవరీ చేసి రిమాండ్ కు పంపారు. డిసెంబర్ 2వ తేదీన ఈ దారుణ హత్య ఒక్కసారిగా ఓరుగల్లు ఉలిక్కిపడేలా చేసింది. అత్యంత కిరాతకంగా రాజా మోహన్ అనే రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ హత్య చేసిన ఉన్మాది పోలీసులు కూడా షాక్ అయ్యేలా చేశాడు. ఆ ఘటన చూసి నగరమంతా షేక్ అయ్యింది. అత్యంత పాశవికంగా హతమార్చాడు కిరాతకుడు. రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్‌ను పెంపుడు కుక్కలను కట్టేసే గొలుసులు, తాళ్లతో కట్టేసి చిత్రహింసలు పెట్టి చంపేశాడు. చనిపోయిన తరువాత ఆ డెడ్ బాడీని కారులో ఎక్కించుకుని నగరమంతా తిరిగి చివరకు రంగంపేటలో జనసంచారం లేని ప్రాంతంలో వదిలి వెళ్లాడుఅయితే శ్రీనివాస్‌కు డబ్బు అవసరం ఉండటంతో రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ రాజమోహన్‌ను ఐదు లక్షల రూపాయలు అప్పు కావాలని కోరాడు. రెండు నెలల నుండి అప్పు కోసం వెంటపడుతున్నాడు. కానీ అక్కడ జనసంచారం ఉండడంతో ఆ ప్లాన్ వర్కౌట్ కాలేదు. అక్కడి నుండి నేరుగా రంగంపేటకు చేరుకుని కారు తో సహా డెడ్ బాడీని రోడ్డు పక్కన పార్కింగ్ చేసి దిగి ఆటోలో వెళ్లిపోయాడు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు దర్యాప్తు చేపట్టి, కేసును ఛేదించారు. సీసీ కెమెరా ఫుటేజ్ ఆధారంగా నిందితుని పట్టుకున్న మట్టేవాడ పోలీసులు కేవలం బంగారం కోసమే హతమార్చినట్లు గుర్తించారు. నిందితుడు గతంలో గ్రామ సర్పంచ్‌గా పని చేశాడని, జల్సాలకు అలవాటుపడి ఇలా తప్పుదారి పట్టాడని పోలీసులు తెలిపారు. చాలామందిని బెదిరించి డబ్బులు వసూలు చేయడం ఇతని నైజం అని పేర్కొన్నారు. నిందితుడి వద్ద నుంచి మూడు ఉంగరాలు, ఒక బ్రాస్లెట్, ఒక చైన్ తో సహా మొత్తం ఎనిమిది తులాల బంగారం స్వాధీనం చేసుకున్న పోలీసులు రిమాండ్‌కు పంపారు.

### సీఎంఆర్ ఇవ్వకుండా ఎగ్గొట్టిన రైస్ మిల్లర్లపై ప్రభుత్వం కఠిన చర్యలు




ప్రభుత్వం నుంచి వడ్లు తీసుకుని ఏండ్ల తరబడి సీఎంఆర్ ఇవ్వకుండా ఎగ్గొట్టిన రైస్?మిల్లర్లపై ప్రభుత్వం కఠిన చర్యలకు దిగుతోంది. డిఫాల్టర్లుగా ప్రకటిస్తూ.. క్రిమినల్ కేసులు, ఆర్ఆర్ యాక్ట్ పెట్టి రికవరీకి ప్లాన్‌చేస్తోంది. మిల్లర్ల విషయంలో ఎమ్మెల్యేలు జోక్యం చేసుకోవద్దంటూ తాజాగా ప్రభుత్వం నుంచి ఆదేశాలు వెలువడ్డాయి. నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేశ్ రెడ్డి నియోజకవర్గంలోని రైస్ మిల్లర్లతో కలెక్టర్, సివిల్ సప్లై ఆఫీసర్లతో కలిసి సమావేశం నిర్వహించారు. వడ్లకు సరిపడా సీఎంఆర్ ఇవ్వాలని మిల్లర్లను ఎమ్మెల్యే ఆదేశించగా, జనవరి 15 తర్వాత క్రిమినల్ కేసులు పెడతామని కలెక్టర్ హెచ్చరించారు. త్వరలో నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేలు రైస్‌మిల్లర్లతో మీటింగులు పెట్టే అవకాశాలున్నట్లు సమాచారం. జిల్లాలో122 రైస్ మిల్లులు ఉంటే ఇందులో 70 మిల్లులను డిఫాల్టర్లుగా ప్రకటించారు. వీరికి ఈసారి వడ్లు ఇవ్వడం లేదు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 487 రైస్ మిల్లులు ఉంటే 274 రైస్? మిల్లులు డిఫాల్టర్ల జాబితాలోకి ఎక్కాయి. వనపర్తి జిల్లాలో సేకరిస్తున్న వడ్లను ఇతర జిల్లాలకు తరలించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. 174 మిల్లులకే వడ్లు. 019ు 20, 2020ు21 సంవత్సరం యాసంగిలో ఇచ్చిన వరి ధాన్యానికి ఇప్పటికి ఎఫ్‌సీఐకి సీఎంఆర్ కింద బియ్యం పెట్టని మిల్లులు 200 వరకు ఉన్నాయి. సీఎంఆర్ పెండింగ్ ఉన్న మిల్లర్లకు గడువు పొడిగిస్తూ వచ్చిన ప్రభుత్వం ఈసారి గట్టిగానే ఝలక్ ఇచ్చింది. జనవరి 15లోగా క్లియర్? కాకపోతే క్రిమినల్ చర్యలు తీసుకోవడానికి అనుమతించింది. సీఎంఆర్? విషయంలో గత ప్రభుత్వం చూసీచూడనట్లు వదిలేయడంతో లైట్‌గా తీసుకున్న మిల్లర్లు పెండింగ్ సిఎంఆర్ పెట్టడానికి నానా తంటాలు పడుతున్నారు.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

### జగిత్యాల జిల్లాలో కల్తీ పాల బాగోతం

## వెలుగులోకి అసలు విషయాలు



జగిత్యాల జిల్లాలో కల్తీ ఆహార పదార్థాలు ఆందోళనకు గురి చేస్తున్నాయి. ఇటీవల ఓ హోటల్ లో ఇడ్లీ లో జెర్రిరాగ తాజాగా కల్తీ పాలు వెలుగులోకి వచ్చింది. జగిత్యాల బృందావనం కాలనీలో కర్నూజ లావణ్య కుటుంబ సభ్యులు అనారోగ్యం పాలు కావడంతో ఏ డాక్టర్ వద్దకు వెళ్ళిన నయం కాలేదు. వాడే పాల వల్ల అలా అవుతుందని అనుమానించారు. అందుకు అనుగుణంగా పాలు డెటాల్ వాసన రావడంతోపాటు పాల అడుగుబాగంలో పిండిలా ఉండడంతో పాలు పోసే మేడిపల్లి మండలం వెంకట్రావుపేట్ కు చెందిన మైదం మల్లయ్య ను నిలదీశారు. పాలు పగిలిపోకుండా ఉండేందుకు బేగింగ్ సోడా కలిపానని స్పష్టం చేశాడు. వెంటనే స్థానికులు ఆయన పోసే పాలను టెస్ట్ చేయడంతో పది శాతం పాలు కూడా లేవని తేలింది. మల్లయ్యను పట్టుకుని పోలీసులకు అప్పగించగా పాలను మున్సిపల్ అధికారులు సీజ్ చేసి ఫుడ్ సేఫ్టీ అధికారులకు పిర్యాదు చేశారు. తనిఖీలు చేసి కేసు నమోదు. స్థానికుల ఫిర్యాదుతో రంగంలోకి దిగిన ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష తనిఖీలు చేపట్టారు. వెంకట్రావు మల్లయ్య స్వగ్రామం వెంకట్రావుపేటకు వెళ్లి ఆయన పాలు సేకరించే వారిని విచారించి పాలల్లో కలిపే పదార్థాలను పరిశీలించారు. ఇంటి వద్ద ఎలాంటి ఆనవాళ్లు లభించలేకపోయినప్పటికీ పాలు తీసుకొచ్చేటప్పుడు పాలు పగిలిపోకుండా ఉండేందుకు బేకింగ్ సోడా కలుపుతున్నట్టు విచారణలో తేలిందని అనూష తెలిపారు. పాల శాంపిల్ సేకరించి ల్యాబ్ పంపించి మల్లయ్య పై కేసు నమోదు చేశామని స్పష్టం చేశారు. మల్లయ్య తో పాటు ఆ గ్రామం నుంచి పాలు సేకరించి పట్టణానికి తీసుకువచ్చే పలువురి పాలను కూడా పరీక్షించామని అందులో ఎలాంటి కల్తి అవశేషాలు లేవని స్పష్టం చేశారు.

## రెస్టారెంట్ ప్రారంభించిన ఎన్ ఎం సి అధ్యక్షులు...



**-కోలన్ రాజశేఖర్ రెడ్డి..**

**నిజాంపేట్, డిసెంబర్ 7(వార్త ప్రతినిధి రాజు)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్ పరిధిలోని కాకతీయ హిల్స్ నందు విజయ్ కుమార్ నూతనంగా ఏర్పాటు చేసుకున్న శ్రీనిధి రెస్టారెంట్ ను నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు .ఈ సందర్భంగా రాజశేఖర్ రెడ్డి శ్రీనిధి రెస్టారెంట్ యాజమని విజయ్ కుమార్ కి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బల్వంత్ రెడ్డి, రమేష్, భాస్కర్ రెడ్డి, తులసీదాస్, రవీందర్, నారాయణ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, మహేష్, మధుసూదన్ రెడ్డి, రఫాత్, నాగరాజు, కుమార్, హరీష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## అనంతారంలోవైభవంగా బొడ్రాయి,పోచమ్మ బోనాలు..



**ఇల్లంతకుంట డిసెంబర్: 08 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామంలో,భూ లక్ష్మి,మహాలక్ష్మి,"బొడ్రాయి"ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా గ్రామంలో ఆదివారం రోజున పోచమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలను నెత్తిన పెట్టుకుని డప్పు చప్పుళ్లతో,శివసత్తుల పూనకాలతో పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకుని బోనాలు చెల్లించి మొక్కులు చెల్లించుకున్నారు. అదేవిధంగా బోనాలతో డప్పు వాయిద్యాల మధ్య మహిళలు బొడ్రాయికి ప్రదక్షిణలు నిర్వహించారు. తమ పిల్లాపాపలను,పాడి పశువులను చల్లగా చూడాలని గ్రామ దేవతలను వేడుకున్నారు. ఇక్కడ ఆచారాలు,సంప్రదాయాలు ప్రత్యేకం. సర్వమత సమ్మేళనాల మరిమళానికి నిలువుటద్ధం. ప్రజల బాగోగులు,ఆపదల నుంచి కాపాడేందుకు ప్రతీ పల్లెలో భక్తి శ్రద్ధలతో బొడ్రాయిని ప్రతిష్ఠాంపజేస్తారు. దుష్టశక్తులు,ప్రకృతి,ప్రకోపాల నుంచి కాపాడే సర్వదేవతల స్వరూపం,"బొడ్రాయి"అని విశ్వసిస్తారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,ప్రజా ప్రతినిధులు పాల్గొని,కుల,మత బేధాలు లేకుండా కన్నుల పండుగలా అందరూ పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులకు అండగా ఉంటుంది



**-ప్రతాప్ రెడ్డి..**

**గజ్వేల్ డిసెంబర్ 08(మన వార్త ప్రతినిధి జీ మురళి)** బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులకు పూర్తి అండగా బి ఆర్ ఎస్ పార్టీ ఉంటుందని మాజీ ఎఫ్ డీ సీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి అన్నారు గత కొన్ని రోజుల క్రితం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త చిక్కుడు కిరణ్ కుమార్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు ఆదివారం గజ్వేల్ లోని ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు సహకారంతో బి ఆర్ ఎస్ పార్టీ నుండి మంజూరైన ప్రమాద బీమా 2 లక్షల చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు అందజేసిన గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ప్రజల పార్టీ అని,బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా పార్టీ అండగా ఉంటుందని పార్టీ కార్యకర్త చిక్కుడు కిరణ్ ఇటీవల ప్రమాదవశాత్తు మరణించగా వారి కుటుంబానికి రెండు లక్షల ప్రమాద బీమా చెక్కును అందజేయడం జరిగిందని అన్నారు, ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్సి రాజమౌళి, వైస్ చైర్మన్ జకీయిద్దిన్, గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, బి ఆర్ ఎస్ పట్టణాధ్యక్షుడు నవాజ్ మీరా, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఖాజా విరాసత్ అలీ, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ఉడెం కృష్ణారెడ్డి, నాయకులు ఆకుల దేవేందర్, గుంటుకు రాజు, బాబా షేర్ అలీ, ఉమర్, అహ్మద్, పాల రమేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్ కి ఎంపిక పట్ల హర్షం..




**ఇల్లంతకుంట మండలం డిసెంబర్: 08 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం:జిల్లా స్థాయి సైన్స్ ఫేర్,ఇన్స్పైర్ విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో ఇల్లంతకుంట మండల కేంద్రానికి చెందిన కేరళ మోడల్ హై స్కూల్,విద్యార్థుల నమూనా లు నామినేట్ కాగా సైన్స్ ఫేర్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని ఆర్లిన్ ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థిని ప్రదర్శించిన పరిశ్రమ వ్యర్థల ఉద్గారణల శుభ్రత ప్రాజెక్టు రాష్ట్ర స్థాయికి ఎంపిక కాగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా,చేతుల మీదిగా అవార్డు తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రతి విద్యార్థిని,విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాన్ని గుర్తించేలా ప్రోత్సహిస్తే ఎన్నో అద్భుతాలు సృష్టిస్తారని వారు తెలిపారు. విద్యార్థులలో ఉన్న సాంకేతిక సృజనాత్మక తను వెలికి తీసేలా విద్యార్థులను ప్రోత్సహించిన గైడ్ ఉపాధ్యాయులు బాలకృష్ణ,మహేందర్,బిన్సీ,నరేష్ రెడ్డి లను అభినందించారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ దేవికి ఘనంగా బోనాలు



**చేగుంట డిసెంబర్ 08, (మన వార్త ప్రతినిధి జీ మురళి)** మెదక్ జిల్లా చేగుంట మండలం కర్ణంపల్లిలో గ్రామంలో జుట్టు వెంకట్ స్వామి రజిత దంపతుల కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి బోనాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు ముందుగా అమ్మవారికి బోనాలు శివసతుల ఊరేగింపుతో అమ్మవారిని ఎదురుకొచ్చి అనంతరం ఊరేగింపు తో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి అత్యంత వైభవంగా నిర్వహించారు ఆదివారం అమ్మవారికి బోనాల సమర్పణ,శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్ని, బోనాలు , ఓడి బియ్యం సమర్పణ తదితర కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎల్లమ్మ తల్లి ఆలయ సముదాయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా, అమ్మవారి నామ స్మరణతో మార్మోగింది. అలాగే పోతరాజుల విన్యాసం, శివసత్తుల జోష్యం విశేషంగా ఆకట్టుకోగా, పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు మహా అన్న ప్రసాదం అందజేశారు ఈ సందర్భంగా భాస్కర్ స్వామి మాట్లాడుతూ గ్రామ దేవతలను పూజిస్తే అంతా మంచే జరుగుతుందని, రేణుకా ఎల్లమ్మ తల్లి ఆశీర్వాదంతో అందరూ బాగుండాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా లోక కళ్యాణార్థమై ప్రతి సంవత్సరం ఎల్లమ్మ తల్లి జమదగ్నిల కళ్యాణ మహోత్సవం మహోత్సవాలు, వార్షికోత్సవ సంబరాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు, కుటుంబ సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ మల్కాజ్గిరి టీం సాయి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం..




**మల్కాజ్గిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :** మల్కాజ్గిరి నియోజకవర్గం లో భారతీయ జనతా పార్టీ యువ విభాగం బీజేవైఎం జాతియ కోశాధికారి,అస్సాం ఇంచార్జి మరియు 'టీం సాయి'వ్యవస్థాపక సభ్యులు పీఎం సాయి ప్రసాద్ నేతృత్వంలో,కౌకూర్ బస్టాప్ వద్ద ప్రత్యేక వైద్య బృందంతో ఉచిత వైద్య క్యాంపును నిర్వహించడం జరిగింది. గతంలో కూడా ఆయుష్మాన్ మల్కాజిగిరి పేరుతో 'టీం సాయి' ఆధ్వర్యంలోనే పలు ప్రదేశాలలో వైద్య శిబిరాలను నిర్వహించడం జరిగింది, మొదట క్యాంపు మౌలాలిలోని, రెండవ క్యాంపు మచ్చ బొల్లారంలోని వజ్ర వెంకీ కమ్యూనిటీ హాలులో, మూడవ క్యాంపు వడ్డేటి యాదవ సంఘం కమిటీ హాలులో, నాలుగవ క్యాంపు యాప్రాల్ బండ బస్తీలోని,ఐదవ క్యాంపు వెంకటాపురం డివిజన్ లో,ఆరవ క్యాంపు మల్కాజ్గిరిలో, మచ్చబొల్లారం డివిజన్ లోని కౌకూరు బస్టాప్ నందు ఏడవ ఉచిత వైద్య క్యాంపును నిర్వహించడం జరిగింది. నిర్వహించిన ఈ ఉచిత వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు తరుణ్రెడ్డి హాజరైయ్యారు. ఇతర సీనియర్ నాయకులు డి.వెంకటేష్,పద్మిని,అజిత్ సాయి,ప్రకాష్ చౌదరి, మల్లికార్జున్ యాదవ్ ఆంథోని రవి కిరణ్, డా. సత్యనారాయణ బాబు, పక్కా శివ, అవినాష్.సుజాత రజనీకాంత్, సుదర్శన్,ప్రదీప్,నిఖిల్, ఆదిత్య,రాజేష్ యాదవ్,రమేష్ యశ్వంత్,శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## సుగ్గల రవికుమార్ స్వప్న దంపతుల కూతురు పెళ్లి వేడుకల్లో పాల్గొని వధువు వరులను ఆశీర్వదించిన కొత్తగూడెం డివిజన్



**-ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య..**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 8 (మన వార్తా ప్రతినిధి )** సుజాతనగర్ మండలం శ్రీ సాయి పరమేశ్వరి ట్రేడర్స్ వ్యాపారస్తులు సుగ్గల రవికుమార్ స్వప్న దంపతుల కూతురు పెళ్లి వేడుకలు కొత్తగూడెం క్లబ్ లో ఈరోజు రాత్రి జరగటం జరిగినది వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది కార్యక్రమంలో కొత్తగూడెం డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య మాజీ ఉర్దూగర్ చైర్మన్ ఎస్.కె అన్వర్ పాషా కంచర్ల కామేశ్వరరావు వేములపల్లి లక్ష్మణ్ రావు ఎంపిటిసి జక్కుల సుందర్రావు చిట్లూరి సుధీర్ కుమార్ నాయకులు గూడెం స్కూల్ చైర్మన్ గొలుసుల నరసింహారావు ఓర్సు ఉపేందర్ చల్ల నాగేశ్వరరావు తూర్పాటి రామారావు తదితరులు వివాహ వేడుకల్లో పాల్గొనడం జరిగినది.

## ప్రతి విద్యార్థి విద్యార్థులకు కరాటే అవసరం



**-మార్కెట్ కమిటీ చైర్మన్ దాసరి ప్రేమ్ చంద్...**

**లక్షెట్టిపేట్( మన వార్త రిపోర్టర్ మధు చారి)** లక్షెట్టిపేట మున్సిపాలిటీ పరిధిలో గురునానక్ ఫంక్షన్ హాల్ లో డ్రాగన్ స్వార్డ్ కుంగ్ ఫు ఫోర్త్ మీట్ కుంగ్ ఫూ కరాటే ఛాంపియన్ షిప్ స్టేట్ లెవెల్ పోగ్రామ్ ను మార్కెట్ కమిటీ చైర్మెన్ దాసరి ప్రేమ్ చంద్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు, సుమారు 700 మంది విద్యార్థులు మరియు 100మంది మాస్టర్ లు పాల్గొన్నారు, వచ్చిన విద్యార్థుల కు కొక్కిరాల రఘుపతి రావు ట్రస్ట్ ద్వారా భోజనం ఏర్పాటు చేసారు. గురునానక్ ఫంక్షన్ హాల్ నిర్వహిస్తున్న ద కుంపు పోటీలు లో మాస్టర్ ఆర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పేదవాడికి అందుబాటులో ఉన్న ఆర్ట్ అంటే కుంపు అని ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలకు కుంగ్ ఫు నేర్పించాలని అన్నారు. ముఖ్యంగా నేటి యుగంలో మహిళలపై జరుగుతున్నటువంటి అగైత్యాల నుండి తమను తమ్ము కపడుకోవడని కుంగ్ ఫు ఆర్ట్ చాలా ఉపయోగా పడుతుంది అని మరియు ఇంత మంది పిలల కు భోజన సహాయం చేసినందుకు స్థానిక ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్సాగర్ రావు గారి ధన్యవాదములు తెలిపారు, పోటీలు లో సుమారు 700 మాంది విద్యార్థులు 100 కుంపు మాస్టర్లు పాల్గొన్నారు. జిల్లా నలు మూలల నుండి విద్యార్థులు రావడం చాలా ఆనందంగా ఉంది అని ప్రభుత్వము కూడా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కూడా కుంపు పై అవగాహన కల్పిస్తూ ఈ విద్యను ప్రతి విద్యార్థికి అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కుంపు మాస్టర్ ఆర్ వెంకటేశ్వర్లు కోరారు. ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు ఎండి ఆరిఫ్, మండల అధ్యక్షులు పింగళి రమేష్ దండేపల్లి మాజీ ఎంపీపీ గడ్డం శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ ముత్యాల శ్రీనివాస్, దండేపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కల వెంకటేశ్వర్లు,కౌన్సిలర్ సురేష్ నాయక్,రంజిత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గాన్ని అభినందించిన ఉజ్వల్ రెడ్డి



**-యువ నాయకులకు అండగా ఉంటానని వాగ్దానం..**

**జహీరాబాద్, డిసెంబర్ 8 (మన వార్తా):** నూతనంగా ఎన్నికైన యువజన కాంగ్రెస్ సంగారెడ్డి జిల్లా కార్యవర్గాన్ని జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం సీనియర్ నాయకులు డాక్టర్ సిద్ధం ఉజ్వల్ రెడ్డి శాలువా పూలమాల లతో సన్మానించి అభినందించారు. జహీరాబాద్ పట్టణం ఆదర్శ నగర్ లో గల తన వ్యక్తిగత కార్యాలయంలో యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో గెలిచిన జహీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షుడు పట్లోల నాగిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి హర్షవర్ధన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు వసిం, బబ్లూ, నరేష్, జిల్లా ప్రధాన కార్యదర్శులు గోవర్ధన్ రెడ్డి, జగదీశ్ రెడ్డి, శివ సాయి, శాసనసభ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శులు మొయిన్, కార్తీక్, ఆయా మండలాల స్థాయి అధ్యక్షులు కోహీర్ కు ముజామిల్, న్యాల్కల్ కు కిరణ్ గౌడ్, మొగుడంపల్లి కి సుభాష్, జహీరాబాద్ కు సునీల్, ఝరసంఘం కు రాఘవేంద్ర లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఉజ్వల్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి యువతనే మొదటి మెట్టని, యువత అనుకుంటే ఏదైనా చేయగలుగుతదని అన్నారు. పార్టీ అభివృద్ధికి యువజన నాయకులు ముందుండాలని, నాయకులుగా ఎదగడానికి తన పూర్తి మద్దతు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ నియోజకవర్గ మండలాల సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## డ్రైనేజ్ సమస్యను పరిష్కరించాలి సాయి రెడ్డి కాలనీ వాసులు..




**మల్కాజ్గిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :** అల్వాల్ జిహెచ్ఎం సర్కిల్ ని 133 డివిజన్ సాయి రెడ్డి కాలనీ లో గత కొన్ని రోజులుగా డ్రైనేజ్ నీళ్లు వర్షపు నీరు క్రమం తప్పకుండా నిలిచిపోవడంతో తీవ్ర ఇబ్బంది పడుతున్నామని. కాలనీవాసులుఅన్నారు. కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ సమస్యను వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డ్రైనేజ్ లైన్ కోసం కూడా సంబంధిత అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయి రెడ్డి కాలనీ అధ్యక్షుడు దిలీప్,సాహదేవ్, విజయ్,లతా రెడ్డి, కనమహాలక్ష్మి,బిక్షపతి, దివ్య ,బాల్ రెడ్డి ,గోపి, తిరుపతి,తో పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సేవాసమితి ఆధ్వర్యంలో ఆర్థిక సాయం



**లక్షెట్టిపేట , డిసెంబర్ 8,(మన వార్త రిపోర్టర్ మధు చారి)**వెంకట్రావుపేట సేవాసమితి ఆధ్వర్యంలో బండి ప్రశాంత్ అనారోగ్య బారిన పడడం వల్ల తెలుసుకున్న సేవా సమితి సభ్యులు ఐదువేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు కార్యక్రమంలో సమితి అధ్యక్షులు ఇండ్ల రమేష్ మరియు సమితి సభ్యులు పాల్గొనడం జరిగినది.

## భారత దేశ అభివృద్ధి,రక్షణే బీజేపీ లక్ష్యం..



**ఇల్లంతకుంట డిసెంబర్: 08 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని ఆదివారం రోజున భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. సౌభాగ్యకరమైన దేశంగా తీర్చిదిద్దడం,భారతదేశపు ఘనమైన ప్రాచీన సంస్కృతిని ప్రపంచానికి చాటిచెప్పడం,దేశాన్ని అభివృద్ధిపథంలోకి పయనింపజేయడం,ప్రపంచంలో భారతదేశాన్ని శక్తివంతమైన దేశంగా తీర్చిదిద్ది ప్రపంచశాంతి,అంతర్జాతీయ న్యాయంలో భారత పాత్రను పెంచడం దేశాన్ని విశ్వగురు స్థానం నిలుపడం పార్టీ లక్ష్యం అని తెలిపారు. రాజ్యాంగములో ఉన్న కొన్ని విశాలమైన ఆశయాలు,దేశాన్ని శక్తివంతమైన ప్రజాస్వామిక రాజ్యంగా తీర్చిదిద్ది పౌరులందరికీ కుల,మత,భేదాలు లేకుండా రాజకీయ,ఆర్థిక,సాంఘిక న్యాయాన్ని,స్వేచ్ఛను కల్పించడం పార్టీ ఆశయాలుగా పెట్టుకుంది అన్నారు. పార్టీ ఆశయాలు నెరవేర్చేది కార్యకర్తలు సంకల్పం మే అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల కన్వీనర్ దేశెట్టి శ్రీనివాస్,మాజీ మండల అధ్యక్షులు నాగసముద్రాల సంతోష్, మ్యాకల మల్లేశం,కొలనూర్ ముత్తాక్కా,బత్తిని స్వామి,భూమల్ల అనిల్,అమ్ముల అశోక్,కమలాకర్ రావు,కోలా సంతోష్ గౌడ్,పొన్నం కృష్ణ,గైని శ్రీనివాస్,లోకోజ్ చంద్రం తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సాయి స్కూల్ పిల్లలకు కరాటేలో పథకాలు...



**ఇల్లంతకుంట డిసెంబర్: 08 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం గాలిపల్లి గ్రామంలో శ్రీ సాయి విద్యానికేతన్ హై స్కూల్ లో చదువుతున్న విద్యార్థులు,ఆదివారం హన్మకొండలోని కాకతీయ యూనివర్సిటీ ఇండోర్ స్టేడియం లో జరిగిన ఇంటర్ స్టేట్ కరాటే చాంపియన్ షిప్ లో పథకాలు సాధించారు.పథకాలు సాధించిన వారిలో ప్రణవ్ గోల్డ్ మెడల్.హర్షిత్ రెడ్డి,సిల్వర్ మెడల్.కౌశిక్,బ్రాంజ్ మెడల్.లు సాధించారు,పథకాలు సాధించిన విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ సుధగొని రమేష్,ప్రధానోపాధ్యాయురాలు కళ్యాణి,కరాటే మాస్టర్ శ్రీనివాస్ లు అభినందనలు తెలిపారు.

# అయ్యప్ప గోశాలలో గోవులకు ప్రత్యేక పూజలు



**గజ్వేల్ డిసెంబర్ 08(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని క్యాసారం వద్దగల అయ్యప్ప గోశాలలో ఆదివారం పురోహితులు నంద బాల శర్మ, గోశాల నిర్వాహకులు చాపత్త శ్రీనివాస్, బొగ్గుల సురేష్, అయ్యప్ప గోశాల నిర్వాహక కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గోవులకు ప్రత్యేక పూజలు నిర్వహించి గోవులకు దాణా సమర్పించారు అనంతరం అయ్యప్ప స్వాములకు బిక్ష ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా పురోహితులు నంద బాల శర్మ మాట్లాడుతూ ముక్కోటి దేవతలు కొలువుండే గోవును పూజిస్తే అంతా మంచి జరుగుతుందని, మార్గశిర మాసం సందర్భంగా అయ్యప్ప గోశాలలో గోవులకు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని గోమాత మరియు హరిహర పుత్ర అయ్యప్ప స్వామి కరుణాకటాక్షాలతో అందరూ బాగుండాలని అయ్యప్ప గోశాలలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని, ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ముక్కోటి దేవతల అనుగ్రహం ఉండాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య, అయ్యప్ప దేవాలయం కమిటీ అధ్యక్షులు ఎర్రం శ్రీనివాస్ గురు స్వామి, గాడి పల్లి శ్రీనివాస్ స్వామి, కూరగాయల రాంబాబు, ఆర్యవైశ్య నాయకులు, మహిళలు చిన్నారులు, గోశాల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇషా జాతీయస్థాయి త్రో బాల్ పోటీలకు కొత్తపల్లి టీం ఎంపిక




**గంభీరావుపేట డిసెంబర్ 8 మన వార్త ప్రతినిధి** హైదరాబాద్ లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నాచారం లో రాష్ట్రస్థాయి త్రోబాల్ కాంపిటీషన్స్ నిర్వహించడం జరిగింది. తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు కూడా పార్టిసిపేషన్ చేయడం జరిగింది. దీనిలో కొత్తపల్లి వారియర్ టీం అద్భుతమైన ప్రదర్శన కనబరిచి ఉత్కంఠ పోరులో ఫైనల్ కి వెళ్లి రాష్ట్రస్థాయి పోటీలలో ద్వితీయస్థానం సాధించడం జరిగిందని జట్టు కోచ్ మరియు జడ్పిహెచ్ఎస్ కొత్తపల్లి పాఠశాల %ాణ% భాను తెలియజేయడం జరిగింది. అదేవిధంగా కొత్తపల్లి త్రో బాల్ టీం జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది. దీనికిగాను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట రామారావు మరియు ఉపాధ్యాయ బృందం క్రీడాకారులను మరియు జట్టు కోచ్ భాను అభినందించడం జరిగింది. అదేవిధంగా కొత్తపల్లి గ్రామస్తులు మరియు క్రీడాకారుల కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా క్రీడాకారులను అభినందించడం జరిగింది. జాతీయస్థాయి పోటీలలో తెలంగాణ రాష్ట్రానికి మరియు కొత్తపల్లి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరడం జరిగింది. జాతీయ స్థాయి త్రో బాల్ పోటీలు డిసెంబర్ 31వ తేదీ నుండి తమిళనాడులోని కోయంబత్తూర్ లో జాతీయస్థాయి పోటీలు ప్రారంభం కానున్నాయి. ఈ కాంపిటీషన్స్ లో భాగంగా కొత్తపల్లి టీం జట్టు కోచ్ భాను నేతృత్వంలో శిక్షణ తీసుకోవడం జరుగుతుంది. రాష్ట్రస్థాయి పోటీలకు ముఖ్య అతిథులుగా సింగర్ మంగ్లీ మరియు రామ్ మిరియాల,నటి శిల్పారెడ్డి, తెలంగాణ స్టేట్ చైర్మన్ శివసేనారెడ్డి హాజరవడం జరిగింది.

# తలమల పిల్లలకు నోట్ బుక్ పెన్సిల్ పంపిణీ



**లక్షెట్టిపేట డిసెంబర్ 8 (మన వార్త రిపోర్టర్ మధు చారి)** తలమల గ్రామంలో గవర్నమెంట్ పాఠశాలలో పిల్లలకు శ్రీ శివ సాయి గణేష్ సేవ సమితి అధ్యక్షులు శ్రీ పాటిబండ్ల ప్రసన్న శ్రీ రామమూర్తి ఆధ్వర్యంలో పిల్లలకు 4000 రూపాయల విలువ గల నోట్ బుక్స్ పెన్సిల్స్ బిస్కెట్ ప్యాకెట్స్ కారా కేకులు స్వీట్స్ పంపిణీ చేయడం జరిగినది ఈ కార్యక్రమానికి హైదరాబాద్ వాస్తవ్యులు పశుపతి శాస్త్రి 2000 వేల రూపాయలు అందజేశారు మిగతా2000 డబ్బులు సమితి నుండి ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సభ్యులు నరేందుల ప్రభాకర్ పాఠశాల సిబ్బంది

## గంభీరావుపేట మండలం లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల సంఖ్య పెంచాలి

**గంభీరావుపేట డిసెంబర్ 8 మన వార్త ప్రతినిధి**
**-SFI జిల్లా సహాయ కార్యదర్శి కళ్యాణ్ కుమార్...**
ఇ సందర్భంగా గంభీరావుపేట మండలంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అనుకూలంగా ఉపాధ్యాయుల సంఖ్య పెంచాలి. ఉపాధ్యాయులు లేనిది విద్యార్థులకు ఏ రకంగా బోధన అందుతుంది ప్రభుత్వాలు మారిన ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల సమస్య తీరడం లేదు ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దడంలో ప్రభుత్వం ఎందుకు బాధ్యత వహిస్తలేదు.అన్ని సబ్జెక్టులకు ఉపాధ్యాయులు ఉంటేనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుంది వెంటనే మండలంలో ఉన్న గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలి లేనిపక్షంలో ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున విద్యార్థులను కలుపుకొని తల్లిదండ్రులను కలుపుకొని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నాము

# రాజన్న ఆలయానికి ఆర్.జే. సి క్యాడర్ ఈ.ఓ ను నియమించాలి...



**-పోలాస నరేందర్ మాజీ ధర్మకర్త,మాజీ సర్పంచ్..**
**వేములవాడ డిసెంబర్ 08 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**
దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ రాజ రాజేశ్వర స్వామి వారి దేవాలయమునకు ఉమ్మడి రాష్ట్రాలనుండే కాకుండా ఇతర రాష్ట్రాలనుండి కూడ దైవదర్శనం కొరకు లక్షలాది మంది భక్తులు విచ్చేయుధురు.భక్తుల వలన రాజన్న ఆదాయం సుమారు 100 కోట్లు వరకు పెరిగింది.రాజన్న ఆలయం రీజనల్ జాయింట్ కమీషనర్ క్యాడర్ గల ఆలయానికి తరుచుగా ,అసిస్టెంట్ కమీషనర్ క్యాడర్ మరియు డిప్యూటీ కమీషనర్ క్యాడర్ గల కార్యనిర్వాహనాధికారులను దేవాదాయ ధర్మాదాయ శాఖా వారు నియమించడం సరైనది కాదు.గతంలో అర్.జే. సి క్యాడర్ గల ఈ.ఓ లు గా శంకర్ రెడ్డి, ఏ.బి.కృష్ణారెడ్డి,అరుణకుమారి,రఘుపతి లాంటి వారు ఎందరో నియమించ బడినారు.కనుక ఆర్.జే. సి.క్యాడర్ గల ఈ.ఓ లనే నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుచున్నాను.ఆలయానికి ధర్మకర్తల మండలి లేదా ఆలయ అభివృద్ధి కమిటీ లేదా ఆలయ సలహా మండలిని ఏర్పాటు చేయాలి.100 కోట్ల రూపాయల ఆదాయం కల్గిన రాజన్న ఆలయానికి ధర్మకర్తల మండలి లేకపోవడం వలన కూడ చాల సమస్యలు ఏర్పడుచుండెను.కనుక ఆలయానికి ధర్మకర్తల మండలి లేదా ఆలయ అభివృద్ధి కమిటీ లేదా ఆలయ సలహా మండలి పేరిట ఏదేని ఒక కమీటీ ఉన్నచో సమస్యలు వెంకధివెంట పరిష్కారం జరుగును.ఆలయ అభివృద్ధి కూడ వేగవంతంగా జరుగును.చేపట్టాలి.రాజన్న ఆలయానికి పురాతన అనుబంధ దేవాలయాలైన శ్రీ భీమేశ్వరాలయం, శ్రీ నగరేశ్వరాలయం, శ్రీ కేదారేశ్వర స్వామీ వారి ఆలయాలతో పాటుగా ఇతరత్రా ఆలయాల అభివృద్ధి కూడ వేగవంతంగా జరుగాలని కోరుచున్నాను.ఎందుకనగా పురాతనమైన ఇట్టి అనుబంధ ఆలయాలు రోజు,రోజుకు షి షితిలావస్థకు చేరుకుంటున్నాయి.ఆలయానికి ధర్మకర్తల మండలి లేకపోవడం వలన కొన్ని పండుగలు మొక్కుబడిగా జరుగు చుండెను.ఉదాహరణకు శ్రీ త్యాగరాజ స్వామీ వారి ఆరాధన వంటి గొప్ప కార్యక్రమాలు మొక్కుబడిగా జరుగు చుండెను.గతంలో ఎంతో వైభవంగా జరిగాయి.

# లక్షెటిపేట ఎం జె పి బాలికల పాఠశాలలో సోలార్ వాటర్ విద్యార్థి ను అందించిన తల్లిదండ్రులు



**లక్షెట్టిపేట , డిసెంబర్ 8,(మన వార్త రిపోర్టర్ మధు చారి)** ఎం జె పి టి బి సి డబ్ల్యూ ఆర్ ఎస్ పాఠశాలలో పిల్లలకు చలికాలం చల్లని నీటితో స్నానం చేయడం చాలా ఇబ్బందికరంగా ఉన్న కారణంగా పిల్లల తల్లిదండ్రులందరూ కలిసి స్వచ్ఛతంగా ముందుకు వచ్చి డబ్బులు సమకూర్చుకొని పిల్లల కోసం సోలార్ వాటర్ హీటర్ ఏర్పాటు చేయడం జరిగినది. పాఠశాల యజమాన్యం తరపున ప్రధాన ఉపాధ్యాయురాలు కే భాగ్యలక్ష్మి మరియు పాఠశాల సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎల్కతుర్తి మండలంలో ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఎన్నిక....



**ఎల్కతుర్తి డిసెంబర్ 8( మన వార్త ప్రతినిది అడ్డూరి అనిల్ )**
**-డిసెంబర్ 21నమాదిగల ధర్మయుద్ధ మహాసభ విజయవంతం చేయండి.....**
**-ఎంఎస్పి జాతీయ నేతలు మంద కుమార్,..**
వేల్పుల సూరన్న మున్నూరు కాపు,బొడ్డు దయాకర్ మాదిగ.ఎమ్మార్పీఎస్ మాజీ జాతీయ పోలిట్ బ్యూరో సభ్యుల ఆధ్వర్యంలో ఎన్నిక జరిగింది.ఈరోజు ఎల్కతుర్తి మండల కేంద్రంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం కంబాల సంపత్ మాదిగ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా ఎంఎస్పి జాతీయ నేతలు మంద కుమార్ మాదిగ , వేల్పుల సూరన్న కాపు , బొడ్డు దయాకర్ మాదిగలు హాజరై మాట్లాడుతూ ఆగస్టు ఒకటో తారీఖున సుప్రీంకోర్టు తీర్పును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్వీకరిస్తూ నిండు అసెంబ్లీలో తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారు మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధత ఏబిసిడి వర్గీకరణ అమలు చేసే బాధ్యత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుంది అవసరమైతే ప్రత్యేకంగా ఆర్డినెన్స్ తీసుకొచ్చి వర్గీకరణ చేస్తామని అసెంబ్లీలో చెప్పడం జరిగింది. నాలుగు నెలలు గడిచినా కూడాఎస్సీ వర్గీకరణ గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మాట్లాడక పోవడం మాదిగ జాతిపై చిత్తశుద్ధి లేదని నిదర్శనంగా రేవంత్ రెడ్డి సర్కారు కపట ప్రేమ చూపిస్తుంది. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో అతిపెద్ద పోరాటానికి శ్రీకారం చుడుదామని రేవంత్ రెడ్డి సర్కార్ పైన యుద్ధం చేస్తాం ఎస్సీ వర్గీకరణ సాధించే వరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం.రానున్న రోజులలో ప్రతి గ్రామ గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ . పునర్నిర్మాణం చేసి తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ కేంద్రంగా. లక్షలాది మాదిగల ధర్మయుద్ధ మహాసభ నిర్వహిస్తామని తెలిపారు.అనంతరం ఎమ్మార్పీఎస్ ఎల్కతుర్తి మండల కమిటీని నియమించడం జరిగింది.

# కల్వకుర్తి పట్టణాన్ని కబ్జా ల నిలయంగా మారుస్తున్న అధికార పార్టీ నాయకులు



**డిసెంబర్ 7 మన వార్త ప్రతినిధి.**
కాంగ్రెస్ పార్టీ సంవత్సర పాలనలో కల్వకుర్తిలో 500 ఎకరాలు కబ్జా చేసింది.మాజీ బీసీ కమిషనర్ తల్లోజు ఆచారి కల్వకుర్తి పట్టణంలోని హైదరాబాద్ చౌరస్తాలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు 66 మోసాలపై ఈరోజు బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది ముఖ్య అతిథులుగా మాజీ జాతీయ బీసీ కమిషనర్ తల్లోజి ఆచారి పాల్గొన్నారు.ఈ సందర్భంగా తల్లోజు ఆచారి మాట్లాడుతూ రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయలేదని రైతులకు ఇస్తానన్న ఎకరాకు 15 వేల రూపాయలు ఇవ్వలేదని రైతుబంధు రెండు దఫాలు రైతులకు రావాలని కాంగ్రెస్ పార్టీ కి డిమాండ్ చేశారు.వృద్ధులకు ఇస్తానన్న2500 రూపాయలను 4000 రూపాయలు ఇస్తామని ఇప్పటివరకు కూడా ఇవ్వలేదని కళ్యాణ్ లక్ష్మి. ఓసీలకు డబల్ బెడ్ రూమ్ లు రాలేదని ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి నిరుపేద ప్రజలకు సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు చేసి ఇవ్వాలని ఆయన అన్నారు.ఇంకా కల్వకుర్తి నియోజకవర్గ విషయానికి వస్తే కల్వకుర్తి నియోజకవర్గనీ కొందరు కబ్జాల నిలయంగా మారుస్తున్నారని వెల్దండలో ఇద్దరూ కల్వకుర్తిలో కొందరుకాంగ్రెస్ నాయకులుకల్వకుర్తిలోఅక్కడక్కడ పోస్టర్లపై ఉన్న ప్రముఖులు కబ్జాలకు పాల్పడుతున్నారని ఇది కల్వకుర్తి అసమర్థతకు నిదర్శనమని కుప్పగండ్ల దగ్గర పట్టా కానీ 16 వందల ఎకరాల భూమిపై అధికార పార్టీ నాయకుల కన్ను పడిందని అందులో 30ఎకరాలు కబ్జా చేసేసారని అన్నారు.ధరణి తీసివేస్తామని చెప్పి సంవత్సర కాలం అవుతున్న తీసివేయలేదని దీనిని ఆసరా చేసుకున్న అధికార పార్టీ నాయకులు మాదారం గ్రామ యువకుడు అమెరికాలో ఉండడంతో అతని 50 ఎకరాల భూమిని కబ్జా చేశారని కలెక్టర్ ను పట్టుకొని అమెరికాలో ఉన్న వ్యక్తి స్థానంలో దొంగ వ్యక్తిని సృష్టించి అమెరికాలో ఉండేది ఇతడే అని దొంగ రిజిస్ట్రేషన్ చేయించడం జరిగిందని ఈ విషయం నరేంద్ర మోడీ దగ్గరికి వెళ్లడంతో అతను లెటర్ రాయడంతో అట్టి నాయకులు కటకటాల పాలయ్యారని ప్రస్తుతం అలాంటి వారికే కాంగ్రెస్ పార్టీ పదవులు కట్టిపడుతుందని ఆయన అన్నారు.అలాగే 60 నుండి 70 సంవత్సరాలుగా రైతన్నలు దున్నుకుంటున్న భూములను ధరణి నుండి కాంగ్రెస్ పార్టీ రాత్రికి రాత్రే దొంగ పత్రాలు సృష్టించి 50 ఎకరాల భూమి ఒక్క ఎకరా 70 లక్షలు పలుకుతుండడంతో అది అమ్ముకొని 25 వేల కోట్ల రూపాయలు.

## రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా ఇందూరి మధుకి సన్మానించిన వికలాంగుడు ఓదెల నరేష్



**వేములవాడ డిసెంబర్ 08 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**
ఆదివారం రోజున రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా ప్రమాణస్వీకారం చేసిన ఇందూరి మధుని గొప్ప మనసుతో ప్రేమాభిమానంతో శాలువాతో సన్మానించి స్వీట్ తినిపించి వికలాంగుడు ఓదెల నరేష్ ఆదివారం రాత్రి ఇందూరి మధు వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఇందూరి మధు రానున్న రోజుల్లో మంచి ఇంకా మరెన్నో పదవులు పొందలని వేములవాడ రాజరాజేశ్వర స్వామివారిని మనస్పూర్తిగా కోరుకుంటున్న వికలాంగుడు ఓదెల నరేష్

## పేదింటి ఆడబిడ్డ పెండ్లికి బి.టి.ఆర్ ఫౌండేషన్ చేయూత



**-బి.టి.ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు బెంద్రం తిరుపతిరెడ్డి...**

**ఇల్లంతకుంట డిసెంబర్: 08 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో పేద కుటుంబానికి చెందిన కాసుపాక రాజయ్య-కవిత,పుత్రిక నవ్యశ్రీ( ప్రావళిక )-ఉమేష్ చంద్ర,వివాహనికి. టేక్ మంచాలు,10000 పది వేల రూపాయల వస్తువులను అందజేసిన బి.టి.ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు బెంద్రం తిరుపతిరెడ్డి.ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాట్లాడుతూ.ఇల్లంతకుంట మండలంలోని పేద కుటుంబాల వారికి ఆడబిడ్డాల వివాహలకి ఎల్లపుడు సహాయాలు అందజేస్తామన్నారు,అన్ని గ్రామాలలోనీ యువకులు,ఫౌండేషన్ సేవా ప్రతినిధులకు సమాచారం అందించాలన్నారు.ఈ సహాయ సేవా శుభ కార్యక్రమంలో పాల్గొన్న ఫౌండేషన్ సేవా ప్రతినిధులు బండారి రాజు,కాసుపాక కిషన్,రాములు,సురేష్,బాపు,శంకర్,పోచమల్లు,గజ్జల.శ్రీనివాస్,వరకోలు సంతోష్,కసుపాక మైసయ్యా,శంకర్,రాజేష్,మల్లయ్యా,సురేష్,పోచయ్యా,మహేష్,తదితరులు నూతన వధువును ఆశీర్వదించినారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లా, పట్టణ ఆర్యవైశ్య మహాసభ మహిళలకు ఘనంగా సన్మానం



**వేములవాడ డిసెంబర్ 08 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో భాగంగా జిల్లా,పట్టణ ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఆదివారం రోజున మహిళలకు ప్రమాణ స్వీకార మహెూత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం వారికి ఆర్యవైశ్య మహాసభ పట్టణ ఆధ్వర్యంలో జిల్లా మరియు పట్టణ ఆర్యవైశ్య మహాసభ మహిళా నాయకులకు ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆర్యవైశ్య మహాసభ జిల్లా నాయకులు, ప్రముఖులు, మహిళ నాయకులు, స్థానిక ఆర్యవైశ్యులు తదితరులు పాల్గొన్నారు

## పట్టణ ఆర్యవైశ్య మహాసభ ప్రమాణ స్వీకార మహెూత్సవంలో

# ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు సన్మానం...




**-ఆది శ్రీనివాస్ కు చిరు సన్మానం...**

**వేములవాడ,డిసెంబర్ 08 ( మన వార్త ప్రతినిధి దిబ్బేటి ప్రవీణ్)**

వేములవాడ పట్టణంలోని పట్టణ ఆర్యవైశ్య ప్రమాణ స్వీకారానికి ముఖ్యఅతిథిగా వచ్చిన ప్రభుత్వ విప్ శాసనసభ్యులు అది శ్రీనివాస్ కు పట్టణ ఆర్యవైశ్య సంయుక్త కార్యదర్శి దెబ్బేటి అనూష మరియు కార్యవర్గ సభ్యురాలు దైత స్రవంతి ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ కు చిరు సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఆర్యవైశ్యుల అభివృద్ధికి తనవంతు సాయం చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు,మహిళలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిరు పేద కుటుంబాలకి ఆర్థిక సాయం



**కమలాపూర్ డిసెంబర్ 08 (మనవార్త ప్రతినిధి కళ్యాణ్)**

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పుల్ల రాజయ్య మరియు మాట్ల చంద్రమౌళి కుటుంబాలను తెలంగాణ రాజ్యాధికార ఐక్య సమితి అధ్యక్షులు పుల్ల శ్రీనివాస్ పరామర్శించి తన సానుభూతిని ప్రకటించి ఆ కుటుంబానికి 5000 రూపాయల చొప్పున రెండు కుటుంబాలకు మొత్తం 10,000 ల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా పుల్ల శ్రీనివాస్ మాట్లాడుతు అంబేద్కర్ నగర్ కు చెందిన కాలనీవాసులు ఎవరికి ఏ ఆపద వచ్చినా తాను అండగా ఉంటానని మరియు వారియొక్క కష్టసుఖాలలో పాలుపంచుకుంటానని తెలిపారు కాలనీవాసులు తమకు ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని, ఆ సమస్య పరిష్కారం కొరకు తన వంతుగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని ఈ సందర్భంగా తెలిపారు. ప్రజలు తమకు ఎటువంటి ఆపద వచ్చిన తన ఫోన్ నెంబర్ 79890 52619 కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని తనవంతుగా పూర్తి సహకారం అందిస్తానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో డా మౌటం కుమారస్వామి, ఉపాధ్యక్షులు ఓస్కుల సునీల్, ప్రధాన కార్యదర్శి శనిగరపు పవన్, మౌటం అశోక్ , పుల్ల నవీన్, పుల్ల శ్రీకాంత్, శనిగరపు రాజు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన అంబులెన్స్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**శాయంపేట మన వార్త (డిసెంబర్ 08)** శాయంపేట మండల కేంద్రంలో 108 నూతన అంబులెన్స్ ను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శాయంపేట మండల ప్రజలకు ఎన్నికల ముందు 108 అంబులెన్స్ ను ఇస్తానని చెప్పి ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నానని అన్నారు.శాయంపేటకు మొదటినుండి అంబులెన్స్ లేకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడ్డారని, ఇప్పటి నుండి ఇక సమస్య ఉండదని అన్నారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

## వేములవాడ పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులుగా సిద్ధంశెట్టి వేణు ప్రమాణ స్వీకారం





**-కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్......**

**వేములవాడ డిసెంబర్ 08 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**

వేములవాడ పట్టణ ఆర్యవైశ్య మహాసభ ప్రమాణ స్వీకార మహెూత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది.

పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు సిద్ధంశెట్టి వేణు ప్రమాణ స్వీకారం లో వేములవాడ శాసన సభ్యులు మరియు ప్రభుత్వ విప్ శ్రీ అది శ్రీనివాస్ పాల్గొని అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలిపారు,పట్టణ సంఘం పక్షాన అధ్యక్షులు సిద్ధం శెట్టి వేణు కృతజ్ఞతలు తెలిపారు. ప్రధాన కార్యదర్శులుగా నరాల శ్రీనివాస్, కటకం శ్రీనివాస్, కోశాధికారిగా కట్కూరి సంతోష్ ,అదనపు కోశాధికారిగా గుండా అశోక్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా కొత్త అనిల్ కుమార్, ఉపాధ్యక్షులుగా చీకటిమల్ల వెంకటేశం , ఉప్పలంచ సత్యనారాయణ , జాయింట్ సెక్రటరీగా కొమ్మ నటరాజ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ లుగా పాత శ్రీధర్ పైడ కృష్ణమోహన్, దెబ్బటి ప్రవీణ్ అదనపు కార్యదర్శులుగా దైత సంపత్ గజవాడ మహేష్ , మహిళా సంఘం అధ్యక్షురాలుగా సిద్ధంశెట్టి వాణిశ్రీ మరియు కార్యవర్గం ,యువజన సంఘం అధ్యక్షునిగా కొమరవెల్లి సంతోష్ కుమార్ మరియు కార్యవర్గం ,వాసవి సేవాదళ్ అధ్యక్షునిగా యాద సంతోష్ కుమార్ మరియు కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు బుస దశరథం మరియు ఎస్ ఆర్ ఆర్ వాసవి నిత్యాన్న సత్రం అధ్యక్షులు బుస శ్రీనివాస్ , సెస్ మాజీ చైర్మన్ శ్రీ అల్లాడి రమేష్ , ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ అధ్యక్షులు శ్రీ చీకోటి శ్రీహరి , మాజీ మండల అధ్యక్షులు చికోటి నరహరి , జిల్లా మాజీ అధ్యక్షులు అల్లాడి శ్రీనివాస్ , జిల్లా మాజీ మహిళా అధ్యక్షురాలు అల్లాడి సరస్వతి , అధ్యక్షులు కటకం సత్తయ్య , కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కన్న కృష్ణ , జగిత్యాల జిల్లా అధ్యక్షులు మైలారపు లింబాద్రి , కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొమురవెల్లి వెంకటేశం, అగ్రహారం మాజీ చైర్మన్ పాత రమేష్ , రాజన్న టెంపుల్ ఏఈఓ. గట్టు శ్రావణ్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ చీకోటి సంతోష్ , అధికార ప్రతినిధులు వంగల మహేష్, మాడిశెట్టి మహేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమం నకు విచ్చేసి విజయవంతం చేసిన పట్టణ ఆర్య వైశ్య సోదర సోదరీమణులందరికీ, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పట్టణ సంఘం అధ్యక్షులు మరియు కార్యవర్గం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు మరియు ధన్యవాదములు తెలపడం జరిగింది.

## శాయంపేటలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవ సభ



**-సంవత్సరం గడిచిన సందర్భంగా ప్రజలకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు..**

**-నిజమైన పేదలకు మాత్రమే ఇందిరమ్మ ఇల్లు..**

**-వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలి..**

**-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..**

**శాయంపేట మన వార్త (డిసెంబర్ 08)**ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలల్లో భాగంగా ఆదివారం రాత్రి శాయంపేట అంబేద్కర్ సెంటర్ లో నిర్వహించిన ప్రజా పాలన - ప్రజా విజయోత్సవ సభ లో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు.ఈ విజయోత్సవ సభలో పెద్ద సంఖ్యలో మహిళలు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ఎమ్మెల్యే కు బోనాలు, ఒగ్గు డోల్లతో ఘనంగా స్వాగతం పలికి సభా స్థలానికి ర్యాలీగా వచ్చారు.అనంతరం సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలందరి ఆశీర్వాదంతో ఎమ్మెల్యే గా గెలిచి సంవత్సరం గడిచిందని, ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే సర్పంచ్ ఎంపీటీసీ జెడ్పీటీసీ సింగిల్ విండో ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని బలపరచాలని కోరారు.పేదవారి కష్టమే నా వృత్తి నియోజకవర్గ సమస్యలే నా వ్యాపారమని మట్టిలో కలిసేవరకు,గొంతులో ప్రాణం ఉన్నంతవరకు పేదవారి కష్టమే నా వృత్తిగా పనిచేస్తా అని అన్నారు.రూ.2 లక్షల పైకి రుణం ఉన్నవారికి త్వరలోనే మాఫీ అందజేస్తామని తెలిపారు. నిజమైన పేదలకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్లను ఇస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కొరకు పైరవీలు చేసే వారిని నమ్మవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి,ఏఎంసి వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్,మాజీ చైర్మన్ పోలపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ బాసని చంద్రప్రకాష్,మాజీ జెడ్పిటిసి చల్ల చక్రపాణి,అధికార ప్రతినిధి చిందం రవి, మాజీ సర్పంచ్ చిట్టి రెడ్డి రాజిరెడ్డి, నాయకులు జంగారెడ్డి దుబాసి కృష్ణమూర్తి ఎండి హైదర్, మారపల్లి కట్టయ్య, ఐరబోయిన రాజు,నరేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.